


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

EVENING EDITION

పేజీలు: 02

PM




వార్

ELECTION SPECIAL 2023

## బీజేపీకి తెలంగాణలో మరో షాక్ .. పార్టీకి విజయశాంతి రాజీనామా

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి మరో షాక్ తగిలింది. మహిళా నేత, సినీ నటి విజయశాంతి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పంపారు రాములమ్మ. కాగా.. కామా రెడ్డిలో సీఎం కేసీఆర్ పై బిజెపి అభ్యర్థి అన్నారు... ఆ పార్టీ స్టార్ క్యాంపె యినర్ అన్నారు... ఇలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయశాంతి కీలక పాత్ర పోషించనున్నారంటూ రాజకీయ ప్రచారం జరిగింది. కానీ అటు అభ్యర్థిగానే కాదు ఇటు క్యాంపెయినర్ గానూ ఆమెకు అవకాశం దక్కక పోవడం పలు అనుమానాలకు దారితీసింది. బిజెపిలో తనకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో విజయశాంతి తీవ్ర అసంతృప్తితో వున్నారని... తన రాజకీయ భవిష్యత్ కోసం కీలక నిర్ణయం తీసుకున్నారంటూ ప్రచారం జోరందుకుంది. ప్రస్తుతం కాంగ్రెస్ లోకి వలసలు కొనసా గుతున్న నేపథ్యంలో విజయశాంతి కూడా బిజెపిని వీడతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి తాజాగా తెరదించారు విజయశాంతి.



తెలంగాణ మలి దశ ఉద్యమంలో విజయశాంతి పాల్గొన్నారు. తెలంగాణ వచ్చాక సొంతంగా పార్టీ కూడా నెలకొల్పారు. కానీ, ఆ తర్వాత ఆ పార్టీలోని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. ఆ తర్వాత పార్టీకి దూరమయ్యారు. అనంతరం, కాంగ్రెస్‌లోకి, ఆ తర్వాత బీజేపీలోకి విజయశాంతి మారారు. బీజేపీలో సుదీర్ఘకాలం నుంచే ఆమె కొనసాగుతున్నారు. బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా తొలగించినప్పటి నుంచి ఆమె పార్టీలో అంటీ ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు డిస్టెన్స్ మెయిం టెయిన్ చేస్తున్నారు. ఇటీవలే పార్టీని లక్ష్యంగా చేసుకుని పరోక్షంగా ట్వీట్లు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. మరోవైపు.. మరోవైపు.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నుంచి రాములమ్మకు పిలుపు వచ్చినట్టు తెలుస్తోంది. ఆమె పార్టీలో తగిన ప్రాధాన్యం ఇస్తామని హైకమాండ్ హామీ ఇచ్చినట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న విధంగా ఫలితాలు వెలువడితే.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆమెకు మెదక్ సిట్టింగ్ నుంచి టికెట్ ఇస్తామనే కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.



## ఢిల్లీలో మళ్లీ తీవ్ర కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ తీవ్రస్థాయిలో కాలుష్యం పెరుగుతోంది. బుధవారం నగరంలో కాలుష్యంతో కూడిన పొగమంచు దట్టంగా కమ్ముకుంది. వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) ఉదయం 8 గంటల సమయంలో 392కి చేరుకుంది. ఆర్‌కే పురం (422), పంజాబ్ బాగ్ (432), ఐజీఐ విమానాశ్రమం (404), ద్వారక (416), రోషిణి (421), ఆనంద్ విహార్ (430), నెహ్రూ నగర్ (434)గా ఉంది. ఇది పీల్చడం రోజుకు 10 సిగరెట్లు కాల్చడంతో సమానమని వైద్యులు అంటున్నారు.



## మహిళా వైద్యురాలిపై అత్యాచారం

మహిళా వైద్యురాలిపై 38 ఏళ్ల వ్యక్తి అత్యాచా రానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరిగింది. ఓ మహిళ వైద్యురాలు భర్తతో విడిపోయి ఒంటరిగా ఉంటోంది. ఆమెకు గాందేవి పోలీస్ స్టేషన్ పరి ధిలోని బ్యాడ్మింటన్ క్లబ్‌లో ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. సదరు వ్యక్తి మహిళను కలిసిందుకు ఇంటికి వెళ్లాడు. అక్కడ ఆమె మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.



## గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం ఆపాలని ఐరాస తీర్మానం

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజాలో మానవతా సహాయం కోసం యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాన్ని ఆమో దించింది. ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి 12 దేశాలు మద్దతు తెలిపారు. అయితే అమెరికాకా, రష్యా, బ్రిటన్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. గాజా స్ట్రిప్‌లో మానవతా సహాయం కోసం అంతర్జాతీయ మానవతా చట్టానికి కట్టుబడి ఉండాలని తీర్మానించింది.

## ఉత్తరకాశీలో స్వల్ప భూకంపం

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో గురువారం తెల్లవారుజామున స్వల్పంగా భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రత నమో దైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. డెహ్రాడూన్‌కు 140 కిలో మీటర్ల దూరంలో భూ అంతర్భాగంలో 5 కిలో మీటర్ల లోతులో భూ కదలికలు సంభవించాయని పేర్కొంది. భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు.

# టీడీపీ-జనసేన కలయిక కొత్త శకానికి నాంది

### నందమూరి బాలకృష్ణ

తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ కలయిక కొత్త శకానికి నాంది అని హిందూపురం ఎమ్మెల్యే, అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురం నియోజకవర్గంలో గురువారం జరిగిన టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ కీలక వ్యాఖ్యలు చేశారు. కలిస్తేనే గెలవగలం అంటూ బాలకృష్ణ అభిప్రాయ పడ్డారు. తెలుగుదేశం పార్టీతో పొత్తుకు అంగీక రించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ధన్య వాదాలు తెలిపారు. ఈ యజ్ఞంలో తాను సైతం ఒక సమిధిగా ఉంటానని పవన్ కల్యాణ్ ముందుకు రావడం అభినందనీయం అని నందమూరి బాలకృష్ణ కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభి స్తోందని..ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రజలంతా బయటకు వచ్చి వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. ఇకపోతే నియోజ కవర్గం ఆత్మీయ సమావేశంలో నందమూరి బాలకృష్ణ తెలుగుదేశం, జనసేన పార్టీ కండు వాలను ధరించి హాజరయ్యారు. అంతేకాదు జై తెలుగుదేశం, జై జనసేన పార్టీ అంటూ నందమూరి బాలకృష్ణ నినదించారు.



**అప్పులు ఊబిలో ఏపీ**

తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయడాన్ని రాష్ట్ర ప్రజలు ఆహ్వానిస్తున్నారని నందమూరి బాలకృష్ణ అన్నారు. వైసీపీ అరాచక పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గద్దెదిం చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పకొచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని నందమూరి బాలకృష్ణ సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నాలుగున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం అని నందమూరి బాలకృష్ణ అన్నారు. వైసీపీ పాలనలో నేరస్థులు రాజ్యమేలు తున్నారని నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. మూడు రాజధానులు అంటూ వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను ఎండగట్టాలి అని టీడీపీ, జనసేన నాయ కులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ప్రజలంతా బయటకు వచ్చి ఉద్యమించాలి అని నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు.

**పవన్ కల్యాణ్ నా సోదరుడు**

ఇకపోతే రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు తాము సిద్ధమని నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. తెలుగుదేశం-జనసేన పార్టీలు కలిసి పోటీ చేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం-జనసేన పార్టీలు కలిసి పనిచేసేలా దిశానిర్దేశం చేసిన పవన్ కల్యాణ్‌కు నందమూరి బాలకృష్ణ ధన్య వాదాలు తెలిపారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒకరినొకరు సహాయసహకారాలతో ముందుకు వెళ్దామని బాలకృష్ణ పిలుపునిచ్చారు.



## బంగాళాఖాతంలో వాయుగుండం

బంగాళాఖాతబంగాళాఖాతంలో వాయుగుండంలో అండమాన్ నికోబార్ వద్ద ఏర్పడిన అల్పపీడనం బుధవారం వాయుగుండంగా మారిందని, గురువారం ఇది తీవ్ర వాయుగుండం కానుందని గోపాల్‌పూర్ వాతా వరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. మధ్యాహ్నం 3.30 గంటలకు విశాఖపట్నానికి దక్షిణ, తూర్పు దిశలో 510 కిలోమీటర్లు, పరదీప్‌కు 650 కిలోమీటర్ల దూరంలో కేంద్రీ కృతమై ఉన్న వాయుగుండం గురువారం ఆంధ్రప్రదేశ్ తీరంలో రీకర్వ్ తీసుకుని ఉత్తర, తూర్పు దిశగా ఒడిశాకు చేరువయ్యే సూచనలు ఉన్నాయన్నారు. దీని ప్రభావంతో తీర ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కెరటాల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున గోపాల్‌పూర్, ధమ్రా, పరదీప్ ఓడరేవులకు 1వ నెంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశామన్నారు. మత్స్య కారులు 18 వరకు వేటకు వెళ్లరాదని సూచించా మన్నారు. గురువారం పూరీ, కేంద్రపడ, కటక్, జగత్సింగ్‌పూర్, భద్రక్, బాలేశ్వర్ జిల్లాల్లో భారీ వర్షాలు (7 నుంచి 11 సెంటీమీటర్లు) కురుస్తాయన్న అంచనాతో 'ఎల్లో' హెచ్చరికలు జారీ చేశామన్నారు.

## చంద్రబాబు గుండె సమస్యతో బాధపడుతున్నారు

**వైద్య నివేదికలను హైకోర్టులో దాఖలు చేసిన న్యాయవాదులు**

టీడీపీ అధినేత చంద్రబాబు కంటి శస్త్ర చికిత్స, ఆరోగ్య పరిస్థితులపై వివరాలను ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టుకు బుధవారం సమర్పించారు.వైద్య నివేదికలను మెమో ద్వారా దాఖలుచేశారు.

**నివేదికలోని వివరాలు ఇవే**

'చంద్రబాబు కుడి కంటికి శస్త్రచికిత్స చేశాం. అనారోగ్య సమస్య నుంచి కోలుకు నేందుకు మేము సూచించిన మందులను క్రమం తప్పకుండా వినియోగించాలి. కంటి పరీక్ష కోసం అయిదు వారాల షెడ్యూలు ఇచ్చాం. శస్త్రచికిత్స చేసిన కంటికి అయిదు వారాలు ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్ పరీక్షి



స్తుండాలి. కంట్లో చుక్కల మందులు వేసు కుంటుండాలి. చంద్రబాబు గుండె సమస్యతో బాధపడుతున్నారు. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలలో సమస్య లున్నాయి. తగినంత విశ్రాంతి అవసరం. మధుమేహాన్ని అదుపులో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలి' అని వైద్యులు తమ నివేదికలో పేర్కొన్నారు.

## నల్లగొండ, మిర్యాలగూడలో ఐటీ సోదాలు

నల్లగొండ జిల్లాలో ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, హైదరాబాద్‌లో 40 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. మిర్యాలగూ డలోని వైదేహీ వెంచర్స్‌తోపాటు రైస్‌మిల్ యజమానులు రంగా శ్రీధర్, రంగా రంజిత్, బండారు కుశలయ్య ఇండ్లలో సోదాలు చేస్తున్నారు. గురువారం ఉదయం 4 గంటల నుంచి ఈ దాడులు కొనసాగు




తున్నాయి. ఒక్క నల్లగొండలోనే 30 బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.



## పొరపాటున కేసీఆర్ గెలిస్తే ఆర్టీసీ ఆస్తులు మిగలవు

కరీంనగర్ జిల్లాలోని ముగ్దుంపురం ప్రచారంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సమక్షంలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 200 మంది నాయకులు బీజేపీలో జాయిన్ అయ్యారు. బీజేపీ సిద్ధాంతాలు, బండి పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని ఆసిఫాబాద్ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబం పేరుతో ఆర్టీసీ ఆస్తి పత్రాల రెడీ అయ్యాయి. 99 ఏళ్ల లీజు పేరుతో దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో మరోసారి కేసీఆర్ పొరపాటున గెలిచిన ఆర్టీసీ ఆస్తులు మిగలవు అని బండి సంజయ్ ఆరోపించారు. మీ పక్షాన యుద్ధం చేస్తున్న నన్ను ఓడించేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారు.. మీపక్షాన పోరాడే నాలాంటోళ్లకు అండగా నిలవండి అని కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ వినతి చేశారు. సొమ్ము కేంద్రానైతే గంగుల సోకు చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. దమ్ముంటే ఆర్వోబీ, స్మార్ట్ సిటీ సహా కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ముగ్దుంపురలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పై బండి సంజయ్ విరుచుకుపడ్డారు. ముగ్దంపురలో వడ్ల బస్తాలను ఐకేపీ కేంద్రానికి తరలిస్తున్న ట్రాక్టర్ ఎక్కి ఆయన నడిపించారు.



## నేడు వికారాబాద్, చేవెళ్లలో మంత్రి కేటీఆర్ రోడ్ షో

తెలంగాణ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా అగ్రనేతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రోడ్ షోలు, ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో మంత్రి కేటీఆర్ గురువారం పర్యటించనున్నారు. వికారాబాద్, చేవెళ్ల నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌కు చేరుకుంటారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మద్దతుగా హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై రోడ్ షో నిర్వహించి ప్రసంగిస్తారు. అనంతరం వికారాబాద్ నియోజకవ ర్గంలోని మర్పిల్లికి చేరుకుంటారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించనున్నారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులు పూర్తిచేశారు. కాగా, గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాల్లో మంత్రి కేటీఆర్ రోడ్ షోలు నిర్వహిస్తారు.



## రేపు రాష్ట్రానికి రాహుల్ గాంధీ.. 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్ షోలు

తెలంగాణ కాంగ్రెస్ లో ఉత్సాహం నింపేందుకు ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. రేపు (ఈ నెల 17న) రాష్ట్రానికి రానున్న ఆయన ఒకేరోజు ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తుఫాన్ పర్యటన చేయనున్నారు. రాహుల్ ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్ర యానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక చేరుకుంటారు. అక్కడ కార్నర్ మీటింగ్ లో మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అక్కడే రోడ్ షో నిర్వహించి బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నర్సంపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు అక్కడే ప్రచారం నిర్వహించి రోడ్డు మార్గంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చేరుకుంటారు. అక్కడి నుంచి పాద యాత్రగా పశ్చిమ నియోజకవర్గానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన వీధి సభలో ప్రసంగిస్తారు. అనంతరం రోడ్డు మార్గంలో సాయంత్రం 6:30 గంటలకు రాజేంద్రనగర్ చేరుకుంటారు. అక్కడ సమావేశానికి హాజరైన తర్వాత ఆయన ఢిల్లీ వెళతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పటి వరకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలు రోజుకు గరిష్టంగా మూడు నియోజక వర్గాల్లో ప్రచారం నిర్వహించారు. రాహుల్ గాంధీ ఒకేరోజు ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించడం గమనార్హం.

# భారత్ గెలిస్తే బీచ్‌లో నగ్నంగా తిరుగుతా.. టాలీవుడ్ హీరోయిన్ సంచలన పోస్ట్

టీమ్ ఇండియా వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీస్‌లో 70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై గెలిచింది. టోర్నీ ప్రారంభం నుంచి ఫ్యాన్స్‌లో గెలవద్దన్న నిరాశ ఉండేది. కానీ వరల్డ్ కప్ 2023లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతుంది. ఆదివారం జరిగే ఫైనల్ బిగ్‌ఫైట్ కోసం భారత్ రెడీ అవుతుంది. దీంతో ఫ్యాన్స్ ఈ సారి కప్ కొట్టడం ఖాయమని అంటున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, తెలుగు హీరోయిన్ రేఖా భోజ్ సోషల్ మీడియా వేదికగా ఓ సంచలన ప్రకటన చేసింది. "ఇండియా వరల్డ్ కప్ కొడితే.. వైజాగ్ బీచ్‌లో స్ట్రీకింగ్ చేస్తా" అని పోస్ట్ పెట్టింది. దీంతో అది చూసిన నెటిజన్లు ఆమె ఫేమస్ అవడానికే అలా పోస్ట్ పెట్టిందని ఫైర్ అయ్యారు. దానికి రేఖా భోజ్ స్పందించింది. 'లేదండి మనస్ఫూర్తిగా ఇండియన్ క్రికెట్ టీమ్‌పై అభిమానంతో చెబుతున్నా. నాకు ఎలాంటి హైప్ అవసరం లేదు. క్రికెట్ మీద అభిమానంతో ఈ పని చేస్తున్నా.. తప్పితే హైప్ కోసం కాదు అని రిప్లై ఇచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు పెట్టిన పోస్ట్ నెట్టింట చర్చనీయాంశమైంది. కాగా, రేఖా భోజ్ బోల్డ్ సినిమా మాంగల్యం, దామిని విల్లా, కలాయ్ తస్మై నమ, కాత్యాయని, స్వాతి చినుకు, రంగీలా వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది. ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాకపోవడంతో ప్రస్తుతం కలర్ సాంగ్స్ చేస్తుంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా పలు పోస్టులు పెడుతుంది.






సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# వన్డే ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ సరికొత్త చరిత్ర..



[redacted] చేయడం ద్వారా డారిల్ మిచెల్‌తో సెంచరీ భాగస్వామ్యాన్ని బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌లో షమీ 7 వికెట్లు తీశాడు. బుధవారం ముంబైలో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో మహ్మద్ షమీ వన్డే ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన జహీర్ ఖాన్ రికార్డును బద్దలు కొట్టాడు. కివీస్‌పై 57 పరుగులకు ఏడు వికెట్లు తీసిన షమీ.. ప్రస్తుతం జరుగుతున్న టోర్నమెంట్‌లో కేవలం ఆరు మ్యాచ్‌లలో 23 వికెట్లు పడగొట్టాడు. 2011 ఎడిషన్‌లో జహీర్ 21 వికెట్లు పడగొట్టాడు. కివీస్‌పై 7 వికెట్లు పడగొట్టి, జహీర్ రికార్డును అధిగమించాడు. 2019 ఎడిషన్‌లో 10 మ్యాచ్‌లలో 27 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ వరల్డ్ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఆల్-టైమ్ రికార్డును కలిగి ఉన్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించి ప్రపంచకప్‌లో భారత్ 4వసారి ఫైనల్‌కు చేరుకుంది. ఇంతకుముందు 1983, 2003, 2011లో ఈ టోర్నీ ఫైనల్‌కు చేరుకుంది.

ఈ ప్రపంచకప్‌లో ఆలస్యంగా తుది జట్టులో చోటు దక్కించుకున్న మహమ్మద్ షమీ.. మరోసారి తన విలువ చాటుకున్నాడు. లీగ్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనే ఐదు వికెట్లతో సత్తాచాటిన ఈ ఉత్తరప్రదేశ్ పేసర్.. ఈ సారి అంతకుమించి ప్రదర్శనతో రెచ్చిపోయాడు. అసలు బంతిని ఆడాలా వద్దా అనే సంశయంలో పడేస్తూ.. కివీస్ బ్యాటర్లను క్రీజులోనే చెడుగుడాడుకున్నాడు. తన తొలి బంతికే కాన్వే (13)ను ఔట్ చేసిన షమీ.. తదుపరి ఓవర్‌లో రచిన్ రవీంద్ర (13)ను వెనక్కి పంపాడు. నాలుగు ఓవర్ల తొలి స్పెల్‌లో కివీస్‌కు చుక్కలు చూపిన లాలా.. ఆ తర్వాత కేన్ విలియమ్సన్, డారిల్ మిషెల్ భాగస్వామ్యాన్ని విడదీసి మరోసారి జట్టును పోటీలోకి తెచ్చాడు. లాథమ్ (0)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న షమీ.. డారిల్ మిషెల్‌ను ఔట్ చేసి ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. కివీస్ టాప్-5 బ్యాటర్లందరూ షమీకే వికెట్ సమర్పించుకోవడం గమనార్హం.. చివర్లో మరో రెండు వికెట్లు తీసిన లాలా.. ఈ వరల్డ్‌కప్‌లో అత్యుత్తమ గణాంకాలతో పాటు.. మెగాటోర్నీల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

**1**

వరల్డ్‌కప్‌లో అత్యంత వేగంగా 50 వికెట్లు (17 ఇన్నింగ్స్‌ల్లో) తీసిన బౌలర్‌గా షమీ రికార్డుల్లోకెక్కాడు.

ఒక ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు (23) తీసిన భారత బౌలర్‌గా షమీ నిలిచాడు.

**4**

వరల్డ్‌కప్ ఫైనల్ చేరడం భారత్‌కు ఇది నాలుగోసారి. 1983, 2003, 2011లో తుదిపోరుకు అర్హత సాధించింది. అందులో రెండుసార్లు (1983, 2011లో) విశ్వ విజేతగా నిలిచింది.

# మోటార్ వైరే మంట పెట్టింది!





[redacted]

**కేసింగ్ దెబ్బతిని వైర్లు బయటకు...**

ఈ అపార్ట్‌మెంట్‌ను జీ+4 విధానంలో నిర్మించారు. మధ్యలో లిఫ్ట్, మెట్లు ఉండగా... వీటికి కుడి వైపున నాలుగు, ఎడమ వైపున నాలుగు చొప్పున ఫ్లాట్స్ ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో వాచ్‌మెన్ గదితో పాటు యజమాని రమేష్ జైశ్వాల్‌కు సంబంధించిన అక్రమ గోదాములు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కుడి వైపు వాచ్‌మెన్ రూమ్ పక్కన పాలిమర్ షీట్లు నిల్వ ఉంచగా.. ఎడమ వైపు రసాయనాల డబ్బాలు ఉంచారు. దీనికి సమీపంలోనే కొన్ని కార్టన్ బాక్సుల్నీ నిల్వ చేశారు. వీటి వెనుక ఉన్న గోడకు స్టార్టర్ నుంచి మీటర్ వరకు వెళ్లిన వైరు కేసింగ్‌తో ఉంది. కార్టన్ బాక్సుల్ని పదేపదే కదిపిన కారణంగా కేసింగ్ దెబ్బతినడంతో వైర్లు బయటకు వచ్చి ఉంటాయని, ఇవి రాపిడికి గురికావడంతో పైన ఉండే పొర దెబ్బతిని లోహపు వైరు బయటకు వచ్చి ఉంటుందని క్లూస్ టీమ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

**మోటార్ ఆన్ చేసిన కొన్ని నిమిషాలకే...**

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ భార్య సోమవారం ఉదయం 8.15 గంటలకు మోటార్ ఆన్ చేశారు. దాదాపు అర్ధగంట తర్వాత 8.45 నిమిషాల ప్రాంతంలో సీసీ కెమెరాలు పని చేయడం మానేశాయి. దీన్ని బట్టి అప్పుడే షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని అంచనా వేస్తున్నారు. వాచ్‌మెన్ దంపతులను ప్రశ్నించిన పోలీసులు మరికొన్ని వివరాలు సేకరించారు. షార్ట్‌సర్క్యూట్ ప్రభావంతో వచ్చిన నిప్పురవ్వల కారణంగా కార్టన్ బాక్సులకు నిప్పు అంటుకుంది.గమనించిన వాచ్‌మెన్ దంపతులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ లోపే ఆ బాక్సుల్లో ఉన్న మెటీరియల్ అంటుకుని మంటలు విస్తరించడం మొదలయ్యాయి. వాచ్‌మెన్ కాలికి గాయం కావడంతో వేగంగా స్పందించలేకపోయాడు. దాంతో మంటలు రసాయనాలకు అంటుకోవడంతో ఊహించని నష్టం జరిగిపోయింది. ఉస్మానియా ఆస్పత్రిలోని బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్న మరో బాధితుడు తల్హా (17) పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## కొత్తగా పెండ్లయిన జంటలకు టీటీడీ గుడ్‌న్యూస్..



వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించబోయే జంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త చెప్పింది. కొత్త జంటలకు తిరుమల శ్రీవారి ఆశీస్సులు పొందే అవకాశాన్ని కల్పించింది. పెళ్ళిన వెంటనే తిరుమలకు వచ్చి నూతన వధూవరులు శ్రీవారి కళ్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకుంటారు. అలాంటి నూతన వధూవరులకు టీటీడీ ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. నూతన వధూవరులు తిరుమలకు వచ్చి శ్రీవారి కల్యాణంలో పాల్గొంటే సకల సౌఖ్యాలు, దాంపత్య జీవితం సాఫీగా సాగుతుందని భక్తుల విశ్వాసం. మరికొందరు ఇరు జంటలు పెళ్లి ద్వారా ఒక్కటయ్యే శుభకార్యం నిర్విఘ్నంగా సాగాలని మొక్కుకుంటారు. అలా పెళ్లి జరిగితే స్వామి వారి కళ్యాణ సేవలో పాల్గొంటారని భక్తులు స్వామి వారికి వేడుకుంటారు. అనంతరం కళ్యాణ సేవలో పాల్గొనాలని తిరుమలకు వస్తారు. అయితే ఎలా టికెట్ పొందాలో ..ఎక్కడికి వెళ్లాలో తెలియదు. నూతన వధూవరుల కోసం టీటీడీ రోజుకు 20 టికెట్లను కేటాయించింది. టికెట్ రూ.1000. ఇందులో కళ్యాణోత్సవం, ప్రత్యేక దర్శనం కలిపే ఉంటాయి. ఈ టికెట్ పొందాలంటే కొన్ని నియమాలు పాటించాలి. పెళ్ళిన కొత్త జంట ముందుగా సీఆర్‌వో కార్యాలయంలో ఆర్జిత సేవా లక్కీ డిప్ కౌంటర్‌కి వెళితే చాలు. ఫోటో ప్రూఫ్ కింద వధూవరుల పెళ్లి నాటి ఫోటో తప్పని సరి. ఇక లిఖిత పూర్వక ప్రూఫ్ కింద వెడ్డింగ్‌కారుడ కూడా తప్పనిసరి. పెళ్ళి వారం రోజుల లోపే ఉండాలి. వీటితో పాటుగా ఆధార్ కార్డ్ సైతం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రాసెస్ ద్వారా నూతన వధూవరులు నేరుగా కల్యాణోత్సవ టికెట్ పొందవచ్చని టీటీడీ అధికారులు తెలిపారు.

## 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు నోటీసులు



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 13 రియల్ ఎస్టేట్ సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీమ్స్ బోరో గ్రూప్, ఎక్స్‌లెన్స్ ప్రాపర్టీస్, ప్రెస్టీజ్ గ్రూప్ ప్రాజెక్ట్స్, సనాలీ గ్రూప్, అర్బన్ యార్డ్స్, హ్యాపీ డ్రీమ్ హోమ్స్, విరతా డెవలపర్స్, రివెండల్ ఫామ్స్, కావూరి హిల్స్, సెవెన్ హిల్స్, బుల్‌డాక్స్, సుమధుర ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సంస్థలు రెరా రిజిస్ట్రేషన్ లేకుండా మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రెరా అనుమతి ఉన్నప్పటికీ ఆ నంబరు లేకుండా ప్రకటనలు జారీ చేస్తున్న జేబీస్ నేచర్ వ్యాలీ, జేబీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సంస్థలకూ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఏజెంట్లుగా వ్యాపారం చేస్తున్న ముగ్గురికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. 15 రోజుల్లోగా వివరణ ఇవ్వని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో 2290 మంది..

నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 608 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. రాష్ట్రంలో అతి తక్కువగా నారాయణపేట నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. అత్యధిక నామినేషన్లు దాఖలైన గజ్వేల్‌లో 70 మంది స్వతంత్రులు ఉపసంహరించుకోవడంతో 44 మంది బరిలో నిలిచారు. బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఎన్నికల గుర్తులు కేటాయించింది. జాతీయ, ప్రాంతీయ పార్టీలకు ఆయా పార్టీల ఎన్నికల చిహ్నాలనే కేటాయించారు. రిజిస్టర్డ్ పార్టీలకు వారి వినతి మేరకు కామన్ సింబల్ కేటాయించగా, ఇండిపెండెంట్ అభ్యర్థులకు వారు కోరుకున్న గుర్తులను కేటాయించారు. ఒకే గుర్తును ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది కోరుకున్న చోట లాటరీ తీశారు. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల వరుస క్రమాన్ని కూడా ఖరారు చేశారు. దీంతో గురు, శుక్రవారాల్లో అభ్యర్థుల బ్యాలెట్ పేపర్లను ముద్రించనున్నారు. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. రాష్ట్రంలోని అత్యధిక నియోజకవర్గాల్లో 16 మందిలోపే అభ్యర్థులు ఉండటంతో ఒకే బ్యాలెట్ యూనిట్ ద్వారా పోలింగ్ నిర్వహించనున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం మూడు బ్యాలెట్ యూనిట్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది.

**పోలింగ్ స్లిప్పుల పంపిణీ**

రాష్ట్రంలో నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి కావడంతో పోలింగ్ స్లిప్పుల పంపిణీని ఎన్నికల అధికారులు ప్రారంభించారు. కొన్ని జిల్లాల్లో బుధవారం నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కాగా మిగిలిన జిల్లాల్లో గురువారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ నెల 25లోగా పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయనున్నారు.